# 2 దినవృత్తాంతములు 36వ అధ్యాయము

1 అప్పుడు దేశపు జనులు యోషీయా కుమారుడైన యెహోయాహాజును స్వీకరించి యెరూషలేములో అతని
తండ్రి స్థానమున అతనిని రాజుగా నియమించిరి. 2 యెహోయాహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది మూడేండ్లవాడై
యెరూషలేములో మూడు నెలలు ఏలెను. 3 ఐగుప్తురాజు యెరూషలేమునకు వచ్చి అతని తొలగించి, దేశమునకు
రెండువందల మణుగుల వెండిని రెండు మణుగుల బంగారమును జుల్మానాగా నిర్ణయించి4 అతని సహోదరుడైన
ఎల్యాకీమును యూదామీదను యెరూషలేము మీదను రాజుగా నియమించి, అతనికి యెహోయాకీము అను
మారు పేరుపెట్టను. నెకో అతని సహోదరుడైన యెహోయాహాజును పట్టుకొని ఐగుప్తునకు తీసికొని పోయెను. 5
యెహోయాకీము ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేములో పదకొండు సంవత్సరములు
ఏలెను. అతడు తన దేవుడైన యెహోవా దృష్టికి చెడునడత నడచుట చేత 6 అతనిమీదకి బబులోనురాజైన
నెబుకద్నెజరు వచ్చి అతని బబులోనునకు తీసికొనిపోవుటకై గొలుసులతో బంధించెను. 7 మరియు నెబుకద్నెజరు
యెహోవా మందిరపు ఉపకరణములలో కొన్నిటిని బబులోనునకు తీసికొనిపోయి బబులోనులోనున్న తన గుడిలో
ఉంచెను. 8 యెహోయాకీము చేసిన యితర కార్యములను గూర్చియు, అతడు హేయదేవతలను పెట్టుకొనుటను
గూర్చియు, అతని సకల ప్రవర్తనను గూర్చియు ఇశ్రాయేలు యూదారాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.
అతని కుమారుడైన యెహోయాకీము అతనికి బదులుగా రాజాయెను. 9 యెహోయాకీను ఏలనారంభించినప్పుడు
ఎనిమిదేండ్లవాడై యెరూషలేములో మూడునెలల పది దినములు ఏలెను. అతడు యెహోవా దృష్టికి చెడునడత
నడిచెను. 10 ఏడాదినాటికి, రాజైన నెబుకద్నెజరు దూతలను పంపి యెహోయాకీనును బబులోనునకు రప్పించి,
అతని సహోదరుడైన సిద్కియాను యూదామీదను యెరూషలేము మీదను రాజుగా నియమించెఉన. మరియు
అతడు రాజు వెంట యెహోవా మందిరములోని ప్రశస్తమైన ఉపకరణములను తెప్పించెను. 11 సిద్కియా
యేలనారంభించినప్పుడు ఇరువది యొకటేండ్లవాడై యెరూషలేములో పదకొండు సంవత్సరములు ఏలెను. 12
అతడు తన దేవుడైన యెహోవా దృష్టికి చెడు నడత నడచుచు, ఆయన నియమించిన ప్రవక్తయైన యిర్మీయా
మాట వినకయు, తన్నుతాను తగ్గించుకొనకయు ఉండెను. 13 మరియు దేవుని నామమునుబట్టి తనచేత ప్రమాణము
చేయించిన నెబుకద్నెజరు రాజుమీద అతడు తిరుగబాటు చేసెను. అతడు మొండితనము వహించి ఇశ్రాయేలీయుల
దేవుడైన యెహోవావైపు తిరుగక తన మనస్సును కఠినపరచుకొనెను. 14 అదియుగాక యాజకులలోను జనులలోను
అధిపతులగువారు, అన్యజనులు పూజించు హేయమైన విగ్రహములను పెట్టుకొని బహుగా ద్రోహులో, యెహోవా
యెరూషలేములో పరిశుద్ధపరచిన మందిరమును అపవిత్రపరచిరి. 15 వారి పితరుల దేవుడైన యెహోవా తన
జనుల యందును తన నివాసస్థలమందును కటాక్షము గలవాడై వారియొద్దకు తన దూతలద్వారా వర్తమానము
పంపుచు వచ్చెను. ఆయన పెందకడలేచి పంపుచు వచ్చినను16 వారు దేవుని దూతలను ఎగతాళి చేయుచు,
ఆయన వాక్యములను తృణీకరించుచు, ఆయన ప్రవక్తలను హింసించుచు రాగా, నివారింపశక్యము కాకుండ
యెహోవా కోపము ఆయన జనుల మీదికి వచ్చెను. 17 ఆయనవారిమీదికి కల్దీయుల రాజును రప్పింపగా అతడు

వారికి పరిశుద్ధస్థలముగానున్న మందిరములోనే వారి యౌవనుల ఖడ్గముచేత సంహరించెను. అతడు
యౌవనులయందైనను, యువతులయందైనను, ముసలి వారియందైనను, నెరసిన వెండ్రుకలుగల వారియందైనను
కనికరింప లేదు. దేవుడు వారినందరిని అతనిచేత కప్పగించెను. 18 మరియు బబులోనురాజు పెద్దవేమి చిన్నవేమి
దేవుని మందిరపు ఉపకరణములన్నిటిని, యెహోవా మందిరపు నిధులలోనిదేమి రాజు నిధులలోనిదేమి అధిపతుల
నిధులలోనిదేమి, దొరకిన ద్రవ్యమంతయు బబులోనునకు తీసికొనిపోయెను. 19 అదియుగాక కల్దీయులు దేవుని
మందిరమును తగులబెట్టి, యెరూషలేము ప్రాకారమును పడగొట్టి, దానియొక్క నగరులన్నిటిని కాల్చివేసిరి. దానిలోని
ప్రశస్తమైన వస్తువులన్నిటిని బొత్తిగా పాడుచేసిరి. 20 ఖడ్గముచేత హతులు కాకుండ తప్పించుకొనినవారిని అతడు
బబులోనునకు తీసికొనిపోయెను. రాజ్యము పారసీకులదగువరకు వారు అక్కడనే యుండి అతనికిని అతని
కుమారులకును దాసులైరి. 21 యిర్మీయా ద్వారా పలుబడిన యెహోవా మాట నెరవేరుటకై విశ్రాంతి దినములను
దేశము అనుభవించువరకు ఇది సంభవించెను. దేశము పాడుగానున్న డెబ్బది సంవత్సరముల కాలము అది
విశ్రాంతి దినముల ననుభవించెను. 22 పారసీకదేశపు రాజైన కోరెషు ఏలుబడియందు మొదటి సంవత్సరమున
యిర్మీయా ద్వారా పలుకబడిన తన వాక్యమును నెరవేర్చుటకై యెహోవా పారసీక దేశపురాజైన కోరెషు మనస్సును
ప్రేరేపింపగా అతడు తన రాజ్యమందంతటను చాటించి వ్రాతమూలముగా ఇట్లు ప్రకటన చేయించెను. 23–
పారసీక దేశపు రాజైన కోరెషు ఆజ్ఞాపించునదేమనగా – ఆకాశమందలి దేవుడైన యెహోవా లోకమందున్న
సకలజనములను నా వశము చేసి, యూదాదేశమందున్న యెరూషలేములో తనకు మందిరమును కట్టించుమని
నాకు ఆజ్ఞ ఇచ్చియున్నాడు; కావున మీలో ఎవరు ఆయన జనులైయున్నారో వారు బయలుదేరవచ్చును; వారి
దేవుడైన యెహోవా వారికి తోడుగానుండును గాక.

# 2 Chronicles 36

1 Then the people of the land took Jehoahaz the son of Josiah, and made him king in his father's stead in Jerusalem.

2 Jehoahaz was twenty and three years old when he began to reign, and he reigned three months in Jerusalem.

3 And the king of Egypt put him down at Jerusalem, and condemned the land in an hundred talents of silver and a talent of gold.

4 And the king of Egypt made Eliakim his brother king over Judah and Jerusalem, and turned his name to Jehoiakim. And Necho took Jehoahaz his brother, and carried him to Egypt.

5 Jehoiakim was twenty and five years old when he began to reign, and he reigned eleven years in Jerusalem: and he did that which was evil in the sight of the LORD his God.

6 Against him came up Nebuchadnezzar king of Babylon, and bound him in fetters, to carry him to Babylon.

7Nebuchadnezzar also carried of the vessels of the house of the LORD to Babylon, and put them in his temple at Babylon.

8Now the rest of the acts of Jehoiakim, and his abominations which he did, and that which was found in him, behold, they are written in the book of the kings of Israel and Judah: and Jehoiachin his son reigned in his stead.

9Jehoiachin was eight years old when he began to reign, and he reigned three months and ten days in Jerusalem: and he did that which was evil in the sight of the LORD.

10And when the year was expired, king Nebuchadnezzar sent, and brought him to Babylon, with the goodly vessels of the house of the LORD, and made Zedekiah his brother king over Judah and Jerusalem.

11Zedekiah was one and twenty years old when he began to reign, and reigned eleven years in Jerusalem.

12And he did that which was evil in the sight of the LORD his God, and humbled not himself before Jeremiah the prophet speaking from the mouth of the LORD.

13And he also rebelled against king Nebuchadnezzar, who had made him swear by God: but he stiffened his neck, and hardened his heart from turning unto the LORD God of Israel.

14Moreover all the chief of the priests, and the people, transgressed very much after all the abominations of the heathen; and polluted the house of the LORD which he had hallowed in Jerusalem.

15And the LORD God of their fathers sent to them by his messengers, rising up betimes, and sending; because he had compassion on his people, and on his dwelling place:

16But they mocked the messengers of God, and despised his words, and misused his prophets, until the wrath of the LORD arose against his people, till there was no remedy.

17Therefore he brought upon them the king of the Chaldees, who slew their young men with the sword in the house of their sanctuary, and had no compassion upon young man or maiden, old man, or him that stooped for age: he gave them all into his hand.

18And all the vessels of the house of God, great and small, and the treasures of the house of the LORD, and the treasures of the king, and of his princes; all these he brought to Babylon.

19And they burnt the house of God, and brake down the wall of Jerusalem, and burnt all the palaces thereof with fire, and destroyed all the goodly vessels thereof.

20And them that had escaped from the sword carried he away to Babylon; where they were servants to him and his sons until the reign of the kingdom of Persia:

[21]To fulfil the word of the LORD by the mouth of Jeremiah, until the land had enjoyed her sabbaths:
for as long as she lay desolate she kept sabbath, to fulfil threescore and ten years.

[22]Now in the first year of Cyrus king of Persia, that the word of the LORD spoken by the mouth of
Jeremiah might be accomplished, the LORD stirred up the spirit of Cyrus king of Persia, that he made
a proclamation throughout all his kingdom, and put it also in writing, saying,

[23]Thus saith Cyrus king of Persia, All the kingdoms of the earth hath the LORD God of heaven given
me; and he hath charged me to build him an house in Jerusalem, which is in Judah. Who is there
among you of all his people? The LORD his God be with him, and let him go up.